మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 28 జూన్ 2024 | పేజీలు 8



## ప్రజాపాలనలో పారదర్శకతే
# అత్యంత ప్రామాణిక్యం

- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తన నిధుల ద్వారా 50 లక్షల రూపాయలు
- ఇకపై ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్ష
- తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు గౌరవంతమైన పాలన అందించేందుకు అధికారులు జవాబుదారితనంగా పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా ఐడిఓసి సమావేశం మందిరంలో జిల్లా అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన శాసనమండలి సభ్యులు కూచూకుళ్ల దామోదర్ రెడ్డి, గోరేటి వెంకన్న, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లతో కలిసి నీటిపారుదల, రెవిన్యూ, వైద్య ఆరోగ్య, మెడికల్ కళాశాల, విద్యుత్, పౌరసరఫరాలు, మిషన్ భగీరథ శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థల పై నమ్మకం కలిగేలా అధికారుల చర్యలు ఉండాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ సమస్యలపై ప్రజలకు అధికారులు గౌరవిస్తూనే వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుందని ఆయన చెప్పారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంతో పని లేకుండానే ప్రతి ఒక్కరికి కావలసిన సమాచారాన్ని అందించాలన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇందిరమ్మ పాలన అందించాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులు అదేవిధంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని రైతులందరికీ సాగునీరు అందించేందుకు జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిధులకు ఎలాంటి కొదవలేదని, ఆయా శాఖల అధికారులు తమ శాఖల్లో అభివృద్ధి పనుల పురోగతిలో వేగం పెంచాలన్నారు. ముందుగా ఆయన నీటిపారుదల శాఖ పై సమీక్షించారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు కావలసిన భూసేకరణ పనులను అధికారులు వెంటనే పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా రానున్న రానున్న ఆరు మాసాల్లో ప్రాజెక్టును పూర్తిచేసి ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరానికి నీరు అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఇప్పటికే ఇప్పటికే అధిక భాగంపనులు పూర్తయినందున మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు ఆయకట్టు పరిధిలోని ప్రతి రైతు పొలానికి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కాలువల్లో జనుము, చెత్త తొలగించేందుకు ఇంజనీరింగ్ అధికారులతో కావలసిన ఎస్టిమేషన్ నివేదికలను రూపొందించాలన్నారు. ప్రభుత్వ ఆస్తులు, భూములను కాపాడేందుకు అధికార యంత్రాంగం




మిగతా 2లో

# నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

- పారదర్శకంగా గృహ జ్యోతి నమోదు చేయాలి
- ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష
- గర్భిణీ స్త్రీల వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- కస్తూర్బా విద్యార్థినీలకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందర బోయి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్‌గర్ జిల్లా కలెక్టర్ విజయేందర బోయి గురువారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రజా పాలనలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో గృహజ్యోతి ఆన్లైన్ ప్రక్రియను కలెక్టర్ విజయేంద్ర బోయి పరిశీలించారు. పారదర్శకంగా గృహ జ్యోతి ఆన్లైన్ నమోదు చేయాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ సి కృష్ణయ్యలను ఆదేశించారు. లబ్ధిదారుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని గృహ జ్యోతి ఆన్లైన్ నమోదు కేంద్రాల సంఖ్యను పెంచాలని సూచించారు. గృహ జ్యోతి ఆన్లైన్ నమోదులో పొరపాట్లకు తావియ్యరాదని ఆమె ఆదేశించారు. తహసిల్దార్ కార్యాల యంలో ధరణి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ధరణి పెండింగ్ దరఖాస్తుల పై తహసిల్దారు తో కలిసి సమీక్షించారు.ధరణి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.పాత రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు రైతులు తమ భూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ప్రభుత్వ దవఖాన ఆవరణలో అమ్మాపూర్ గ్రామానికి చెందిన మహిళ రోగిని వైద్య సేవలను గూర్చి కలెక్టర్ ఆరా తీశారు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి రాహుల్ ను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారిని ఆదేశించారు.గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ దవఖాన లోని ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును కలియ తిరుగుతూ రోగులతో మాట్లాడారు. ప్రజారోగ్యంపై నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిశుభ్రంగా ఉంచాలని వైద్యాధికారికి సూచించారు.అక్కడి నుండి నేరుగా ఆగ్రో రైతు సేవ కేంద్రం-2 ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు.రైతులకు ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎరువులు, పురుగుమందుల సరఫరా గురించి స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విత్తనాలను విక్రయించేలా





మిగతా 2లో

# అమ్మ ఆదర్శ పాఠశాలలు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అమ్మ ఆదర్శ పాఠశాలలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం ఉదయం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ మీద ఇంజనీరింగ్, విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 329 పాఠశాలలను ఎంపిక చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పనులు ప్రారంభించి ఇప్పటికే పనులు పూర్తి అయిన వాటికి మండలానికి మూడు చొప్పున ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మరికొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్న వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని, ఏ పాటశాల ఏ తేదీన పూర్తి చేసి ఇస్తారో లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని కార్యనిర్వహాక ఇంజనీర్లను ఆదేశించారు. పనులు పూర్తి అయిన వాటిని

మిగతా 2లో

మా స్ఫూర్తి ప్రదాతకు
పంచమ వర్ధంతి నివాళులు



రైతు బాంధవుడు, అజరామరమైన కీర్తిప్రతిష్ఠలు, ఉన్నతమైన వ్యక్తిత్వంతో మహోన్నతంగా జీవించి, తరించిన మా ఇంటిదైవం కీ॥శే॥ ఇప్పలపల్లి జగన్నాథ్‌రెడ్డి గారు పరమపదించి నేటికి 5 సంవత్సరములు గడుస్తున్నా.. మీతో గడిపిన ఆ మధుర జ్ఞాపకాలు అనునిత్యం మా హృదయాలలో కదలాడుతూనే ఉన్నాయి. మీరు ఏలోకాన ఉన్నా మీ చల్లని ఆశీస్సులు మా అందరికీ ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ...
బాధాతప్త హృదయాలతో..

భార్య : ఇప్పలపల్లి తిరుపతమ్మ
కుమారులు - కోడళ్లు
E.భరత్‌కుమార్‌రెడ్డి - S.తేజస్వినిరెడ్డి
E.శరత్‌కుమార్‌రెడ్డి - దీపికారెడ్డి
కూతురు - అల్లుడు
G.స్వాతి - G.కృపాకర్‌రెడ్డి

కీ॥శే॥ ఇప్పలపల్లి జగన్నాథ్‌రెడ్డి
జననం : 1957 మరణం: 28-06-2019
మనుమలు :
E.సాయి విఘ్నేశ్‌రెడ్డి, E.అగస్త్యరెడ్డి, G.అభ్యుదయరెడ్డి
మనుమరాళ్లు: E.శ్లోకారెడ్డి, G.అనుజ్ఞరెడ్డి
గ్రామం : కల్లెపల్లి, మండలం : రాజాపూర్, జిల్లా : మహబూబ్‌నగర్

నేడు మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో (కల్లెపల్లి) ఎమ్మెల్యే శ్రీ జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల వితరణ కార్యక్రమము ఉన్నది. గ్రామంలోని నాయకులు, పెద్దలు, యువకులు హాజరు కాగలరని మనవి.

## నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

(మొదటిపేజీ తరువాయి)



వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ ఉండేలా చూడాలని వ్యవసాయ శాఖ ఏడి యశ్వంతరావును కలెక్టర్ ఆదేశించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులతో కంప్యూటర్ విద్య, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అంటూ విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనుల పరిశీలించి వివరాలను ఇన్చార్జి ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉంది, విద్య మంచిగా అందిస్తున్నారా అంటూ కలెక్టర్ విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను తో పాటు భోజనాన్ని అందించాలని, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా విద్యార్థినీలను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయ బృందాన్ని ఆదేశించారు. కలెక్టర్ వెంబడి ఎంపీఓ అనిల్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్ ఏ. ఈ.రఘు. తహసిల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్ శేఖర్ మండల రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ శశికిరణ్ సీనియర్ అసిస్టెంట్ క్రాంతి గౌడ్ ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ మోహసిన్ సీనియర్ అసిస్టెంట్ మద్దిలేటి జూనియర్ అసిస్టెంట్ వెంకట్రాములు తహసీల్దార్ సిబ్బంది సంజీవులు. రాంబాబు తదితరులు ఉన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మండల విద్యా అధికారులు పరిశీలించి ప్రధానోపాధ్యాయునీతో కలిసి పని సంతృప్తికరంగా పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సిందిగా ఆదేశించారు. పనులు పూర్తి అయిన వాటికి అన్ని డాక్యుమెంట్ల తో ఎంబి లు సమర్పించాలని సూచించారు. పనులు ప్రారంభం చెయకముందు, పని పూర్తి అయ్యాక ఉన్న ఫోటోలు విధిగా జత చేయాలని తెలియజేశారు. ఏకరూప దుస్తుల పై సమీక్షిస్తూ విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు ఇచ్చేయాలని, పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య ఇప్పటి వరకు ఏకరూప దుస్తులు ఇచ్చినవి, ఇవ్వకుండా మిగిలి ఉన్న దుస్తుల వివరాలు ఇవ్వాల్సిందిగా జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, రోడ్ల భవనాల శాఖ ఇంజనీర్ దేశ్యా నాయక్, పిడిడిఆర్డిఏ, ఉమాదేవి, విద్యాశాఖ నుంచి అధికారులు, డిఇలు తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీకి యం.ఎల్.సి కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి బస్సు బహుకరణ

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి సతీమణి కూచుకుళ్ళ సౌభాగ్యమ్మ పేరుపై గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణంలో మెడికల్ కళాశాలకు బస్సును అందజేశారు. మెడికల్ కళాశాలకు అందజేసిన బస్సును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కూచుకుళ్ల ఫౌండేషన్ ( ఇన్ ది మెమోరీ ఆఫ్ కీ .శే . కూచుకుళ్ల సౌభాగ్య ) మెడికల్ కాలేజ్ విద్యార్థుల సౌకర్యార్థం కోసం బస్ ని డొనేట్ చేయడం జరిగింది అని కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి డాక్టర్ రాజేష్ రెడ్డి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ , విద్యార్థులు %ా%. పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. సైబర్ మోసగాళ్ల బారి నుండి డబ్బులు పోగొట్టుకోకుండా ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్ ను గురువారం ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆన్ లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. ఒకవేళ అనుకోకుండా సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే, తక్షణమే 1930 లేదా డయల్ 100 నంబర్లకు ఫోన్ చేసి డబ్బులు పోగొట్టుకున్న విషయం ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. తమ అకౌంట్ లో డబ్బులు పోయిన 24 గంటల లోపుగా పైన తెలిపిన నంబర్లకు ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న డబ్బులు వెనక్కి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. స్మార్ట్ ఫోన్ వాడే పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం, ఇన్స్పెక్టర్ శ్రీను ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రామాణిక్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసుల నమోదు తో పాటు నష్టాన్ని రికవరీ చేయాలని మంత్రి రెవెన్యూ అధికారులకు సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికై ప్రతి గ్రామంలోని రైతుల నుండి వివరాలను స్వీకరించేందుకు ప్రత్యేక ప్రొఫార్మాలను రూపొందించి, భూ యజమాని పేరు, భూమి అతనికి ఎలా వచ్చింది పూర్తిస్థాయి వివరాలను నమోదు చేసి ధరణి సమస్యల పరిష్కారానికి నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రానికి ఓ రోల్ మోడల్ గా నిలిచేలా ధరణి సమస్యల పరిష్కారం జరగాలన్నారు. అధికారులు ప్రజలకు చిత్తశుద్ధితో జవాబు దారితనంగా పనిచేసే వారికి రెండు చేతులు జోడించి నమస్కరిస్తామని, అందుకు అనుగుణంగా పనిచేసే అధికారులకు అదే స్థాయిలో కఠిన చర్యలు ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి తన నిధులనుండి 50లక్షల రూపాయలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో కావలసిన మౌలిక సదుపాయాలతో పాటు సిబ్బంది వసతులకు కావలసిన పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. సమాజంలో అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి గొప్ప దన్నారు. ప్రతి ఒక్క డాక్టర్ సేవా భావంతో ముందుకు వచ్చి పేదలను ఆదుకోవాలని సూచిం చారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, డాక్టర్లు మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. మెడికల్ కాలేజీకి జిల్లా ఆసుపత్రికి మిషన్ భగీరథ కనెక్షన్ ఇచ్చి నీటిని అందించాలని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ఆదేశించారు. శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు తనకు వద్దకు వచ్చే 100 మంది రైతుల్లో ఎక్కువమంది ధరణి సమస్యలపైనే వస్తున్నారని, ధరణి సమస్యలపై వచ్చే రైతులకు తహసిల్దార్లు రైతులతో దురుసుగా ప్రవర్తించకుండా వారి సమస్యపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. బిజినపల్లి మండలం లోఎన్నికల ముందు హడావిడిగా మార్కండేయ ఎత్తిపోత పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించిందని, ఏడు నెలల గడిచిన ఇంతవరకు ఎలాంటి పురోగతి లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇంతకు ఆ ప్రాజెక్టు పనులు జరుగుతాయా జరగవాని అధికారులను ఆయన ప్రశ్నించారు.అధికారులు తమ శాఖల పురోగతి అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలతో సంబంధిత సమస్యలపై చర్చిస్తే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని సూచించారు. అధికారులు పూర్తి పారదర్శకంగా పనిచేయాలి. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మంత్రివర్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు సూచనలు చేసిన విధంగా ప్రజలకు మెరుగైన పాలన అందించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేయాల్సి ఉంటుందన్నారు.ముఖ్యంగా తాహసిల్దార్లు రానున్న వారం రోజుల్లో పెండింగ్ ధరణీ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారం కోసం రాత్రి 9 గంటకు ప్రతిరోజు టెలికాన్ కాన్ఫరెన్స్ నిర్వహించడంతోపాటు ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, నిర్లక్ష్యం వహించే తాహసిల్దార్లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని, ప్రతిరోజు రైతులు తనతో వాగ్వివాదం చేస్తున్నారని, రైతులకు నష్టపరిహారం అందేలా అధికారులు పరిష్కారాన్ని త్వరతిగతన చర్యలు చేపట్టాలన్నారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో మొన్న గాలివానకు 200 కు పైగా విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయని, వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. కొంతమంది ఎఈలు ప్రజా ప్రతినిధులు చెప్తే వినాలని ధోరణిలో ఉన్నారని, ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. ధరణి, రెవిన్యూ సమస్యలపై వచ్చే రైతులకు తహసిల్దార్లు వినయంతో వారికి సమాధానం చెప్పి పని అవుతుందో లేదో అనే విషయాన్ని తెలియజేయాలన్నారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, చీర్ల శ్రీనివాసులు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వన మహోత్సవం ద్వారా మొక్కలు నాటాలి : కలెక్టర్



మహబూబ్ నగర్, మేజర్ న్యూస్: జులై మొదటి వారం లో వజ్రోత్సవ వన మహోత్సవం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినందున జిల్లాలో మొక్కలు నాటుటకు అన్ని శాఖల అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు .గురువారం మహబూబ్ నగర్ పట్టణం లో కె.సి.అర్ ఏకో పార్క్ లో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జిల్లాలో వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమంలో 30 లక్షల 87 వేల మొక్కలు నాటుటకు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని నర్సరీ లు,నర్సరీల్లో మొక్కల లభ్యత పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. .జిల్లాలో 441 జి.పి. నర్సరీ లు,9 అటవీ శాఖ నర్సరీ లు,మున్సిపాల్టీల్లో 6 నర్సరీ లలో మొక్కలు అభ్యంగా ఉన్నట్లు సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కు నిర్ణయించిన లక్ష్యం ను వివిధ శాఖల వారీగా విభజించి లక్ష్యాలు కేటాయించినట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖలు కేటాయించిన లక్ష్యం ప్రకారం జులై మొదటి వారం లో నిర్వహించే వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ సత్యనారాయణ,డి.అర్.డి. ఓ నర్సింహులు,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,మున్సిపల్ కమిషనర్ లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జర్నలిస్టుకు కార్పోరేట్ వైద్యం - టీయూడబ్ల్యూజే(ఐజేయూ)రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్అలీ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించినట్లు టియుడబ్ల్యుజే (ఐ జేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్అలీ అన్నారు నల్లమల్ల ప్రాంతానికి చెందిన వివిధ సంఘాల జర్నలిస్టులు హైదరాబాదులో విరాహత్ అలీ ఆధ్వర్యంలో టియు డబ్ల్యూ జె ఐజేయూలో చేరారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓ యూనియన్ లో యూనియన్లో పనిచేస్తే ఆ సంఘం నేతలు ఏ ఒక్క సమస్యపై స్పందించలేదని ఈ సందర్భంగా నల్లమల విలేకరులు విరహత్ అలీ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి జర్నలిస్టుకు రూ. 10 లక్షల విలువగల హెల్త్ కార్డును అందజేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ,అందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. దీంతోపాటు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య కోసం ప్రత్యేక జీవోను తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. త్వరలో నల్లమలలో జర్నలిస్టుల శిక్షణా తరగతులను నిర్వహిస్తామని ఆయన తెలిపారు రాష్ట్రంలోని ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, నేతలు పవన్, శ్రీనివాసరావు ,శంకర్ నాయక్ ,రాజు , సాయిబాబు ,బాలరాజు, శ్రీధర్ ,నారాయణరావు ,బాలరాజుగౌడ్, బాలస్వామి, తిరుపతయ్య, కుమార్, రాజశేఖర్, అశోక్, గోపి, రాజు, ప్రశాంత్, బృందావన్, చంద్రశేఖర్ ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి డాక్టర్లను పరామర్శించిన రావుల



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల గుండెపోటుకు గురై చికిత్స తీసుకుని విశ్రాంతి తీసుకుంటున్న ప్రముఖ డాక్టర్లు మురళీధర్, రమేష్ బాబు లను మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి గురువారం పరామర్శించారు. సమాజంలో ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేస్తున్న మీలాంటి వారు ఆరోగ్యంగా ఉండాలనీ కోరుకుంటున్నానని ఆయన అన్నారు. మర్రికుంట శ్రీను తండ్రి చీర్ల బుచ్చన్న దశదిన కర్మలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సత్తార్ టీచర్ తండ్రి ఎత్తం కరీం పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సాహితివేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాతృమూర్తి అనసూయమ్మ మాజీ సర్పంచ్ మరణించిన విషయం తెలుసుకుని శంకర్ గౌడ్ ను పరామర్శించి ఓదార్చారు. రావుల వెంట జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నందిమల్ల రమేష్, ఎం. డి గౌస్, రమేష్ చంద్ర, వహీద్, మర్రి కుంట శ్రీను, దేవర్ల నరసింహా, ముద్దు సార్, రాజేందర్, కొత్తకోట బాలయ్య ఉన్నారు.

## జిల్లా మత్స్య సహకార సంఘం మొదటి కార్యవర్గ సమావేశం

**- ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్**

**- జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు**



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఫిషరీస్ ఆఫీస్ లో జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చేప పిల్లల టెండర్స్ నోటిఫికేషన్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి అన్నారు, మరియు జిల్లాలోని పలు గ్రామ సొసైటీలలో ముదిరాజులకు మత్స్య సహకార సభ్యత్వం చేయడం గురించి, సభ్యత్వం ఉన్న సభ్యులకు గల ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద ఇన్సూరెన్స్ వివరాలు గురించి డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ రాణా ప్రతాప్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహ నాయుడు మరియు డైరెక్టర్స్ హనుమంతు, రామకృష్ణ, ఆనంద్, పెద్ద విజయ్, ఆంజనేయులు, సరిత, వెంకటేష్, ఎదురింటి శ్రీనివాసులు,ఉషనప్ప పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో యువశక్తి ఫౌండేషన్ చైర్మన్, ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ వనపర్తి ప్రధాన కార్యదర్శి సాయి తేజ సహకారంతో యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రభాస్ నటించిన కల్కి మూవీ విడుదల సందర్భంగా ప్రభాస్ అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, భయపడకూడదని, రక్తదానం చేయడం వల్ల రక్తం తీసుకున్న వారి కంటే ఇచ్చిన వారిగా లాభం ఎక్కువ ఉంటుందని, మన శరీరంలో రక్తం శాతం 14 కు మించి ఉండరాదని ఆయన తెలిపారు. రక్తం ఎక్కువగా ఉంటే గుండెపోటు, అధిక కొవ్వు తో కూడిన రోగాలు వచ్చే అవకాశం ఉందని, రక్త దానం చేయడం వల్ల సమాజానికి , మనకు కూడా ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. రక్తదానం మహాదానం – రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి అని ఫౌండేషన్ చైర్మన్ సాయితేజ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి తేజ, విజయ్ కుమార్, రోహన్ చారి, ఎండి ఫిరోజ్, ఫయాజ్ ఖాన్, శివ, బల్వీర్, కిరణ్, శివంజీ, వెంకటేష్, మన్నెం, భాను, రాజు పాల్గొన్నారు.

## గత 20 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కళ నెరవేరింది



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** గత 20 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న భాషా పండితుల, పి.ఈ.టి.10479 పోస్టుల అప్గ్రేడేషన్ కల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చినందుకు పండితుల ఆనందాన్ని వ్యక్తం చేశారు. 27.06.2024 రోజున ప్రమోషన్ తీసుకొని వారంతా కొత్త పాఠశాల లో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు బి.ఇ. విజయ్ కుమార్, నాయకులు నాగర్ కర్నూలు ఎం.యల్.ఎ కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎం. ఎల్.ఏ రాజేష్ రెడ్డి మరియు డిఇఓ గోవింద రాజులు చేతుల మీదుగా ప్రమోషన్ ఆర్డర్లు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు బి.ఇ.విజయ్ కుమార్ నాయకులు కొంగరి జానయ్య లు తీసుకున్నారు.

# ఆర్ఐ వెంకట్ రెడ్డి పై లోతైన దర్యాప్తు చేయండి...!

**- అధికార దుర్వినియోగానికి పాల్పడే అధికారులను సస్పెండ్ చేయడం సంతోషకరం...!**

**- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన హేమాజీపూర్ గ్రామ నివాసి రాఘవేందర్...**





**బాలానగర్ మేజర్న్యూస్:** బాలానగర్ ఆర్ఐ వెంకట్ రెడ్డిపై లోతైన దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అధికార దుర్వినియోగానికి పాల్పడే అధికారులను సస్పెండ్ చేయడం సమంజసమేనని హేమాజిపూర్ గ్రామ నివాసి రాఘవేందర్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం ఈమేరకు బాలానగర్ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హేమాజీపూర్ గ్రామంలో సర్వే నంబర్ 113లో తన తండ్రికి సంబంధించిన భూమి వివాదంలో ఉండగానే..? ఆర్ఐ కావాలని జోక్యం చేసుకొని ! ఎకరం భూమిని ఇతరుల పేరు పైన మార్పిడి చేయించారని ! ఆరోపించారు. వివాదం ఉన్న నేపథ్యంలో ఈ భూమిపై ఎలాంటి ట్రాన్సాక్షన్స్ జరపవద్దని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని, అలాగే అప్పటి జిల్లా కలెక్టర్ రవి నాయక్కు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని తెలిపారు. అలాగే జడ్చర్ల కోర్టులో కూడా పిటిషన్ వేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇదేమి పట్టించుకోని ఆర్ఐ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ? ఎకరం భూమిని ఇతరుల పేరు పై ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఇదే విషయాన్ని పలువురు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. అంతలోనే ఆర్ఐ సస్పెండ్ కావడం మంచి పరిణామం అని, అడ్డు అదుపు లేకుండా చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఆర్ఐ వ్యవహరించారని ! ఆరోపించారు ఆర్ఐ వెంకట్ రెడ్డి చేతిలో ఎంతోమంది బాధితులు మోసపోయారని, వారందరిని కలుపుకొని ఆర్ఐపై మూకుమ్మడి చర్యలకు పూనుకుంటామని పేర్కొన్నారు. విలేకరుల సమావేశ అనంతరం ఆయన బాలనగర్ పోలీస్ స్టేషన్లో ఆర్ఐ వెంకట్ రెడ్డిపై ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

## ధన్వాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం మరియు వసతి కొరకై ఎమ్మెల్యేకు వినతిపత్రం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** స్థానికంగా ధన్వాడ డిగ్రీ కళాశాల కు ప్రత్యేకించి భవనం లేకపోవడంతో అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా తగ్గుతుండటం, కాలేజ్ ఉనికి ప్రశ్నార్థకంగా మారడం తో ఆవేదన చెందిన ధన్వాడ యువకులు స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి వినతిపత్రం ద్వారా ఎమ్మెల్యే కు సమస్యలను వివరించారు ప్రధానంగా కళాశాలకు భవనం, మరియు హాస్టల్ సదుపాయం ఏర్పాటు చేయాలని యువకులు కోరారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే స్థానికంగా ఉన్న పాత తహసీల్దార్ ఆఫీస్ను పరిశీలించి తాత్కాలికంగా కళాశాలకు వినియోగించుకునేల అందుకు తగ్గ మరమ్మతులు ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు ఇక బాలురకు స్థానికంగా ఉన్న బాలుర వసతి గృహంలో(హాస్టల్)లో, బాలికలకు స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాల భవనంలో ఉండేలా హాస్టల్ వసతి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో ధన్వాడ యువకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, జడల బాలరాజు, వీరేష్ గౌడ్, రాఘవేందర్ నేత, చక్రి, వెంకటేష్, భాను ప్రకాష్, మోనేష్ ఛారి, మోసిన్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు




**నారాయణపేటటౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు షి టీమ్ పోలీసులు, భరోసా సెంటర్ టీమ్ కోస్గి మండలం, గుండుమల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు మరియు మాదకద్రవ్యాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్బంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ జిల్లా పరిధిలో మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరిని నమ్మరాదని ఎవరి పైన అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వారికి సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బల్ రాజ్, భరోసా సెంటర్ టీమ్ సభ్యులు దేవి, రాధిక, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు

## ఈనెల 30న ఖోఖో క్రీడాకారులకు పి.ఈ.టిలకు సన్మానం



**మక్తల్ మేజర్న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఖో ఖో ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఏ. విలియం ఆదేశాల మేరకు ఈ నెల 30న జాతీయ, అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవాన్ని పురస్కరించుకొని, మక్తల్ ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్, ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జాతీయస్థాయిలో ఖో ఖో ఆడిన ఏ వయసు వారైనా క్రీడాకారులను, ఖో ఖో ఆటకు సేవలందిస్తున్న పీఈటీలను ఈ నెల 30న ఆదివారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో, ఉదయం 10 గంటలకు మక్తల్ యం.యల్.ఏ వాకిటి శ్రీహరి ద్వారా ఘనంగా సన్మానం చేస్తున్నట్లు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత బి. గోపాలం,జాతీయస్థాయి ఖో ఖో క్రీడాకారులు,సభ్యులు బి.రూప ,బి. దీప, బి.శిల్ప ,బి.పుష్ప గురువారము విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆసక్తి గల ఖో ఖో క్రీడాకారులు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీతో హాజరై సన్మానంపొందగలరని బి.గోపాలం అన్నారు. మధ్యాహ్న భోజన వసతి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, జి ఏ.విలియం, బాలరాజయ్య,జిల్లా డివైయస్ఓ వెంకటేష్ శెట్టి, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. వివరాలకు 77 02 71 31 39 సంప్రదించగలరు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన కొంకలి శేఖర్ అనారోగ్యంతో మృతిచెందదరంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 ఆర్థిక సాయం కింద పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన కొంకల శేఖర్ మృతి చెందిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి తీసుకుపోవడంతో ఆయన మానవతా దృక్పథంతో స్పందించి రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో బి చంద్రయ్య పెంటారావు రవి మధుకర్ నాగరాజు తదితరులున్నారు.

## అక్రమ మట్టిని అడ్డుకోండి తసిల్దార్ ఎస్ఐకి ఏం వినతి పత్రం





**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** జిల్లేడు దిన్నెలో ప్రభుత్వ భూమి సర్వే:నెంబర్ 164.లో ఏర్ర గుంట చెరువు వున్నది. చెరువులో మట్టిని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుం డా అక్రమంగా జేసిబి టిప్పర్ సాయంతో మట్టిని తరలిస్తున్నారు. అక్రమంగా మట్టి ని తరలిస్తున్న వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వ అధికా రుల కు వినతి పత్రాలు అందజేశారు.

## విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లిమండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. మరియు సాయుధ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో మండల వైద్య అధికారులు 1200 మంది విద్యార్థులకు ఆల్బెండ టాబ్లెట్లను పంపిణీ చేశారు , విద్యార్థుల ఎదుగుదలకు ఈ టాబ్లెట్లు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. చిన్నారులలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయన్ని అందించిన ఉపాధ్యాయులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** గత వారం క్రితం అనారోగ్యం తో మరణించిన దామరగిద్ద మండల %×జు౯ా% ఆర్ వెంకట్రాములు కుటుంబానికి గురువారం మండలం లో ఉన్న ప్రతి పాఠశాల ఉపాధ్యాయులందరు తమ వంతు ఆర్థిక సహకారం అందించడం జరిగింది జిల్ల పరిషత్ పాఠశాల కాన్కూర్తి %+ఎవీ% అన్నపూర్ణ చేతుల మీదుగా 116000/- ఒక్క లక్ష పదహారు వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేసి ధైర్యం చెప్పడం జరిగింది వెంకట్రాములుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మొదటి కుమారుడు ఫీజికల్ ఛాలెంజ్ వారి కుటుంబ పరిస్థితి ని గమనించి మండలం లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం అందించడం జరిగింది వారి కుటుంబం బాధలో నుండి త్వరగా కోలుకోవాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘాల నాయకులు %ూ౯ుఖ%, తపస్, %ఖుఖీ%, టీపీటీఫ్ దశరథ్, సత్యనారాయణ రెడ్డి, బాలజీ, శ్రీనివాస్,నాగేందర్ పాల్గొన్నారు.

# శాంతిభద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది ముందు ఉండాలి

### - డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలి - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్





**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** గురువారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బ్లూ కోట్స్ సిబంధికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొని మాట్లాడుతూ సమాజం లో శాంతి భద్రతలు కాపాడడంలో బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం అందించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల యొక్క ధన, మాన, ప్రాణ, రక్షణకు కాపాడవలసిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉన్నదని కావున పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్నటువంటి (వర్టికల్స్) విభాగాలలో ఉన్నటువంటి బ్లూ కోర్టు సిబ్బంది ముందు వరుసలో ఉండి ఆపద సమయంలో తక్షణ స్పందన కలిగి ఉండాలని ఎస్పీ తెలిపారు. బ్లూ కోట్స్ సిబ్బంది మంచి క్రమశిక్షణ, సమయపాలన, వృత్తి పట్ల బాధ్యత, యూనిఫామ్ నీట్ టర్ణఅవుట్ కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని ప్రజలతో సూచించారు. సమాజంలో వేగంగా పెరుగుతున్న జనాభా మరియు సాంకేతికంగా అనేక మార్పులు చెందుతున్నయి ఈ తరహాలోనే నేరాలు బాగా పెరుగుతున్నాయి నేరాలు అరికట్టడంలో పోలీసు వ్యవస్థలో కూడా మార్పులు రావాలని ప్రతి ఒక్కరు సాంకేతికంగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తక్షణ స్పందన డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు బ్లూ కోర్ట్స్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ఉన్న సంబంధిత ప్రదేశాలకు వెళ్లి బాధితులకు సహాయం చేయాలని అత్యవసర కాల్స్ వచ్చినప్పుడు సంబంధిత ఎస్ హెచ్ ఓ కు సమాచారం ఇస్తూ అక్కడికి వేగంగా చేరుకోవాలని అక్కడ ఎటువంటి సమస్యను రిసీవ్ చేసుకున్న సమయం, ప్రమాద స్థలం కు చేరుకున్న సమయం, సమస్య పరిష్కరించుటకు మరియు పరిష్కారం లకు పట్టిన సమయం వంటి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. సమస్య పెద్దదిగా ఉంటే వెంటనే పై అధికారులకు తెలపాలి అని సూచించారు. డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించకుంటే సంబంధిత వ్యక్తులపై శాఖపారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నేరస్తులపై నిఘా తమ పరిధిలోని ఉన్న పాత నేరస్తుల పై నేర ప్రవృత్తి గల వ్యక్తులు రౌడిలు, అనుమానిత వ్యక్తులు, మొదలగు నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని ప్రతిరోజు పాత నేరస్తులను తనిఖీలు చేస్తూ వారి కదలికలపై నిఘ ఏర్పాటు చేయాలని తెలిపారు. బ్లూ కోర్ట్స్ సిబ్బంది ముందస్తు నేర నియంత్రణలో భాగంగా ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు ఆస్తుల దగ్గర పాయింట్ బుక్స్ ఏర్పాటుచేసి ప్రతిరోజు తనిఖీ నిర్వహిస్తూ సంబంధిత ఏరియాలో గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎక్కువగా జన సమర్థత గల ప్రదేశాలలో, స్కూల్స్, కాలేజ్, హాస్పిటల్స్, బస్టాండ్, ఏరియాలలో విజిబుల్ పోలీస్ ఇంకా ఉండి ప్రజల్లో భద్రతాభావం పెంపొందించాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వాణిజ్య సంస్థలు కాలనీలు, అసోసియేషన్స్, వెల్ఫేర్ అసోసియేషన్స్ మొదలగు వ్యక్తులతో కమ్యూనిటీ సమావేశాలు ఏర్పాటు చేసి సీసీటీవీ కెమెరాల గురించి అవగాహన కల్పించి తమ ఏరియాలో పెట్టుకునే విధంగా చూడాలని, అలాగే సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బ్లూ కోట్స్ విధులు నిర్వర్తించేవారు అప్రమత్తంగా ఉండాలని ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎన్ లింగయ్య, ఎస్ బి సిఐ రామ్ లాల్, ఐటి కోర్ టీం శ్రీనివాసులు, జిల్లా బ్లూ కోర్ట్స్, పెట్రో కార్స్ పోలీసు సిబంది మొదలగు వారు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ ప్రోత్సాహక రాయితీ నిధులు విడుదల

### - జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి చక్రపాణి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహక రాయితీ నిధు లను ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి చక్రపాణి తెలిపారు. రాయితీ నిధులను రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేసేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా రూ.1621.28 లక్షల నిధులు విడుదల చేశార న్నారు. జిల్లాలో 2022-23 సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులకు రెండో సంవత్సరం ఆయిల్ పామ్ తోట మెయింటెయిన్స్, అంత రపంటల సాగు కోసం, తోట యాజమాన్యానికి రూ. 1,13,73075 (ఒక కోటి 13 లక్షల 73 వేల 75 రూపాయలు) మొత్తం 668 మంది రైతుల ఖాతాలో జమ చేశాము అదేవిధంగా 2023-24 మొదటి సంవత్సరం ఆయిల్ పామ్ తోట మెయింటెయిన్స్, అంత రపంటల సాగు కోసం, తోట యాజమాన్యానికి రూ.28,87,618(28 లక్షల 87 వేల ఆరు వందల పద్దెనిమిది రూపాయలు) విడుదల అయ్యాయన్నారు మొత్తం 171 మంది ఆయిల్ పామ్ రైతుల ఖాతాలలో జమ చేశాము. ఈ ఆయిల్ పామ్ తోటల ప్రోత్సాహకం అంతర పంటల సాగుకు రూ.2,100, ఆయిల్ పామ్ తోట యాజమాన్యం కోసం రూ.2,100 మొత్తం కలిపి రూ.4,200 ఒక ఎకరానికి చొప్పున బ్యాంకు ఖాతాల్లో జామచేషమన్నారు. అదే విధంగా జిల్లాలో ఆయిల్ పామ్ తోటలు, పండ్ల తోటలు, కూర గాయ తదితర పంటలు పండించే రైతులకు సబ్సిడీ పైన డ్రిప్ పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ 100%, సన్న చిన్న కారు రైతులకు 90% సబ్సిడీ, పెద్ద రైతులకు 80% సబ్సిడీపై డ్రిప్ పరికరాలను అందించడం జరుగుతుందని అదేవిధంగా 75% సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో 1400 ఎకరాల ఆయిల్ ఫామ్ పంటలు, పండ్ల తోటలకు 723 ఎకరాలు అదేవిధంగా 1289 ఎకరాల లో స్ప్రింక్లర్ రైతులకు అందజేయడం జరుగుతుంది. కావున అర్హత గల రైతులు రైతు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, 1బి, మరియు పాస్ పోర్ట్ సైజు ఫోటోను తీసుకొని మీసేవ కార్యాలయంలో అప్లై చేసుకొని సంబంధిత ఉద్యాన అధికారి కార్యాలయంలో కేవలం డిడి రూపంలో చెల్లించి సమర్పించవలసిందిగా కోరారు. యూనిట్లను అప్లికేషన్ సీనియార్టీ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు

# హెచ్‌సియువి.సి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు హెచ్‌సియువి.సి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్, మాజీ విద్యార్థి సంఘం నాయకులను, ఎస్ఎఫ్ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తూ మరో ఐదు మంది విద్యార్థులకు పదివేల ఫైన్ వేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం తీసుకుందని, ఈ నిరసన తర్వాత విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాలా నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారని, ఈ సస్పెన్షన్‌తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్థకంలో పడనున్నాయని ఆయన తెలిపారు. ఇదే విశ్వవిద్యాలయంలో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణం అయిందో మనకు తెలిసిందేనని ఆయన గుర్తు చేశారు. యూనివర్శిటీలో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూనివర్శిటీ లో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని, అణచివేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థులపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యవాదులందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి, జిల్లా కమిటీ సభ్యులు భరత్, సాయి, కుమార్, స్వాములు, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల నేస్తం డీఎన్ఆర్



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండలంలోని నిరుపేదల నేస్తం మాదారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి (డీ ఎన్ ఆర్) అని సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎండి శైబాజుద్దీన్ అన్నారు. గురువారం మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన సందడి బాలమణి, అదే విధంగా రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎరుకలి జంగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఇట్టి విషయాలను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ధ్యాప నిఖిల్ రెడ్డి ఒక్కో కుటుంబానికి రూ. 5000 చొప్పున మొత్తం రూ.10,000 లు అందించారు. ఈ సందర్భంగా శైభాజుద్దీన్, జంగారెడ్డి లు మాట్లాడుతూ మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక చేయూతనివ్వడంతో నిరుపేదలు ఆయనను ఆశీర్వదిస్తున్నారన్నారు. నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు చనిపోయిన వెంటనే స్థానిక నాయకుల ద్వారా ఐదు వేల రూపాయలు అందిస్తూ నిరుపేద ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తున్న డిఎన్ఆర్ చేస్తున్న సహాయానికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జంగారెడ్డి సీనియర్ నాయకులు లింగప్ప, నాయకులు హరీష్, కే.ఆంజనేయులు, అనిల్, శాంతయ్య, మల్లయ్య, ఆనంతరాములు, రామచంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు కప్పెర చంద్రయ్య, నాయకులు డా.రాజేశ్, మాసుం రైడర్, బాలయ్య, అజీజ్, మల్లేష్, మోహన్ రెడ్డి, జంగా రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రలు పంపిణి చేసిన డాక్టర్ కాడం కీర్తి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రలు 1129 మంది పిల్లలకు డాక్టర్ కడం కీర్తి మరియు వైద్య సిబంది పంపిని చేసినరు. కె జి బి వి స్కూలల్లో మరియు గ వర్నమెంట్ అన్ని స్కూలల్లో 5 వ తరగతి నుండి 10వ తరగతి వరకు వున్న బాలికలకు ఇవ్వడం జరిగినది. మరియు మాఫ్ ఆఫ్ దే అల్బెండజోల్ మాత్రలు కూడ ఇవ్వడం జరిగినది.

## కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అందించే పురస్కారాలకు చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పోచంపల్లి ఇక్కత్, డ్రెస్, జనరల్ వెరైటీస్, నారాయణపేట, గద్వాల చీరల నేత పని రకాల్లో నైపుణ్యం కలిగిన కళాకారులు ఈ పురస్కారాలకు అర్హులని చెప్పారు. వీవింగ్ కేటగిరీలో 2023 డిసెంబర్ 31 నాటికి 30 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో పదేళ్ల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డిజైనింగ్ కేటగిరీలో 25 సంవత్సరాల వయస్సు నిండి, వృత్తిలో ఐదేళ్ల కనీసం అనుభవం ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే కళాకారులు తాము తయారు చేసిన పూర్తి వస్త్రమును శాంపిల్ గా గద్వాలలోని ఐడి ఓసి లో ఉన్న తమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. నమూనాగా పంపే వస్త్రము అమ్మకం చేయరాదని, తయారు చేసిన వస్త్రము లేదా డిజైన్ తానే స్వయంగా రూపొందించినట్లుగా స్వీయ ధృవీకరణ పత్రము సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారాలు తమ కార్యాలయంలో లభిస్తాయని, జులై 5లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నియమించబడ్డ అవార్డు ఎంపిక కమిటీకి ప్రతిపాదనలుగా పంపించడం జరుగుతుందన్నారు. పురస్కారాలకు ఎంపికైన నమూనాలు అవార్డు ప్రధానం చేసిన తర్వాత సంబంధిత చేనేత కళాకారులకు పోస్టు ద్వారా తిరిగి పంపించనున్నట్లు వివరించారు.

# విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు ఉండాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట టౌన్, మేజర్న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగు దొడ్లు ఉండాలని, తాగునీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం ఆమె మక్తల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఏ ఏ పనులు చేపట్టారు. ఇంకా ఏం పనులు చేయాల్సి ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 560 మంది విద్యార్థులు ఉన్నారని తెలుసుకున్న ఆమెవారి సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. పాఠశాలలోని పలు తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. గురువారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏం తిన్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగారు. ఇంకా కొంతమందికి యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందలేదని విద్యార్థుల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే, ఆయా విద్యార్థులకు యూనిఫాంలు పాఠ్యపుస్తకాలు అందజేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలోని పదో తరగతి గదిలోకి వెళ్ళి విద్యారులతో మాట్లాడారు. పదో తరగతి లో 10 జీపీఏ ఎంతమంది సాధిస్తారని విద్యార్థులను అడిగారు. మీకు అవసరమైన వసతి సౌకర్యాలను, విద్యా ప్రమాణాలను పెంచేందుకు తాము కృషి చేస్తామని, డిసెంబర్ వరకు సిలబస్ కూడా పూర్తి అవుతుందని, చివరగా కష్టపడి పరీక్షలు రాసి 10 జిపిఏ సాధించాల్సింది మీరే అని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆమె సంగం బండ రోడ్ మార్గంలో ని కస్తూర్బా విద్యాలయాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అక్కడి ఎస్.ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఆ పాఠశాలలోని 6, 8, 9, వ తరగతి తో పాటు ఇంటర్ సెకండియర్ విద్యార్థులతో మాట్లాడి, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని అందరికీ అల్ ది బెస్ట్ చెప్పారు. ఆ పాఠశాల ప్రహరిని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో వివిధ రకాల పూల, పండ్ల మొక్కలు పెంచాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఈ కస్తూర్బా పాఠశాలను ఒక మాడల్ గా మార్చాలని అక్కడి ఎస్ ఓ ను సూచించారు. కాగా అంతకు ముందు కలెక్టర్ మండలంలోని ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి కొత్తగా చెప్పట్టిన నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఆ పాఠశాలలోనూ విద్యార్థులకు యూనిఫాంలు నేటికీ పంపిణీ చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే యూనిఫాంలు అందజేయాలని ఆదేశించారు. ఆ పాఠశాలకు చెందిన ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఆయా కార్యక్రమాలలో పిఆర్ఈఈ హీర్యా నాయక్, సెక్టోరల్ ఆఫీసర్ శ్రీనివాస్, మక్తల్ తహశీల్దారు సువర్ణ రాజు, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వపు లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి

### - బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం ముదిరాజ్



**లింగాల,మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగపరుచుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి సలేశ్వరం ముదిరాజ్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో చాలామంది కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటున్నారని అది వాస్తవం కాదని తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులని అన్నారు. చాలామంది అనారోగ్యంతో బాధపడుతూ 50 నుండి 60 సంవత్సరాల లోపు చనిపోతున్నారని గుర్తు చేశారు. ఈ పథకంలో చేరితే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చునని అన్నారు. ఉద్యోగులు తప్ప, కూలీలతోపాటు ఇతరులెవరైనా ఇందులో చేరవచ్చని అన్నారు. తెల్ల రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏడాదికి కేవలం 22 రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. 5 సంవత్సరాలకు కలిపి ఒకేసారి కేవలం 110 రూపాయలు మాత్రమే చెల్లించాలన్నారు.18 నుండి 55 సంవత్సరాల మహిళలు మరియు పురుషులు అర్హులన్నారు.తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ లను బ్యాంకు చాలనుకు జతచేసి అచ్చంపేట లేబర్ ఆఫీసులో ఇవ్వాలని సూచించారు. పాలసీదారు సహజ మరణం పొందితే రు.1లక్ష 30 వేలు ఇన్సూరెన్స్ నామినికి వస్తాయన్నారు. ప్రమాదవశాత్తు మరణం వల్ల రు. 6 లక్షలు ఇన్సూరెన్స్ నామినికి వస్తాయన్నారు. ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరికి వివాహ నజరానాగా 30 వేల రూపాయల చొప్పున వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30 వేల రూపాయలు చొప్పున వచ్చే అవకాశం ఉందన్నారు. 1 సంవత్సరం పాలసీ పొందిన తర్వాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగితే 50% వికలాంగునిగా ఉంటే 2 లక్షల 50 వేలు 100% వికలాంగులుగా ఉంటే రు.5 లక్షలు పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. ఒక్కసారి 110 రూపాయలు చెల్లిస్తే 5సంవత్సరాల వరకు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. అంటే మీరు కేవలం సంవత్సరానికి 22 రూపాయలు మాత్రమే చెల్లించినట్లని అన్నారు. ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవని, విలువైనవని కాబట్టి ఈ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు చేపించుకోగలరని కోరారు. మరింత సమాచారం కోసం ఎంపీడీఓ,తాసిల్దార్, లేబర్ ఆఫీసర్ కార్యాలయాలను సంప్రదించగలరని సూచించారు.

# విద్యార్థుల చదువుతో రాజకీయాలు వద్దు

### - 60లక్షల బిల్లు చేసుకొని సొంతంగా కట్టించానని మాజీ ఎమ్మెల్యే ప్రచారం

### - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** విద్యార్థుల చదువులో రాజకీయాలు చేయకూడదని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. తాడూరు మండలంలోని కుమ్మెర, సిర్సవాడ గ్రామాల్లో నిర్మించిన పాఠశాలలను బుధవారం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం పాఠశాలల్లో కొత్త సంస్కరణలు తీసుకొస్తుందన్నారు. వచ్చే డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధి పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. విద్యార్థులకు కులమతాలకు అతీతంగా చదువులు సాగేలా సీఎం రేవంత్ రెడ్డి సంస్కరణలు తీసుకొస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు విద్యాశాఖను కూడా సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నారని వివరించారు. సిర్సవాడ జడ్పీ హైస్కూల్ ప్రభుత్వ నిధుల ద్వారా వెచ్చించి నిర్మించడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈ స్కూల్ కాంపౌండ్ గోడ నిర్మాణానికి 60 లక్షలు బిల్లు చేయించుకున్నారనీ ఆరోపించారు. ప్రభుత్వ బిల్లులు చేయించుకొని సొంతంగా ట్రస్ట్ ద్వారా నిర్మించానని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేపీటీసీ రోహిణిగోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య మండల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇప్పలపల్లి జగన్నాథ్ రెడ్డి పంచమ వర్ధంతి సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ

### - హాజరుకానున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** బాలానగర్ ఉమ్మడి మండలంలో రాజకీయపరంగా తనదైన ముద్ర వేసుకున్న పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇప్పలపల్లి జగన్నాథ్ రెడ్డి పంచమ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన స్వగ్రామం కల్లేపల్లిలో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయనున్నట్లు ఆయన కుమారులు భరత్ కుమార్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. స్వర్గీయ తన తండ్రి పేరు పైన విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరు కానున్నారని, పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు హాజరై పంచమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని తమ తండ్రి కల్లేపల్లి జగన్నాథ్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఈ సందర్భంగా వారి కుమారులు భరత్ కుమార్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు.

## నూతన ఎస్సై విక్రమ్‌ను కలిసిన మండల నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట ఎస్సై అభిషేక్ రెడ్డి బదిలీ కావడంతో నూతన ఎస్సైగా భాద్యతలు చేపట్టిన విక్రమ్ ను మండల కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ నాయకులు బీఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడి నుండి నాగర్ కర్నూల్ కు బదిలీ అయిన ఎస్సై అభిషేక్ రెడ్డికి కూడా సన్మానించి తన సేవలను గుర్తు చేసుకున్నారు .ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ మండలంలో ఉన్న రాజకీయ నాయకులు యువత ప్రజా సంఘాల నాయకులు పోలీసు శాఖకు సహాకరించాలి అని అన్నారు.ఈ సందర్భంగా వారు కూడా ఫ్రెండ్లీ పోలీసు విదానాన్ని అమలు చేసేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ హజహర్ అలీ శ్రీహరి కోట్ల రాజేష్ పుట్టి ఆంజనేయులు చందు దర్పల్లి వెంకటేష్ చంద్రశేఖర్ రిపోర్టర్ కృష్ణ అశోక్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ గురై గేదె మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్నూరు గ్రామ శివారులో విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు బాధితుడు తెలిపార గ్రామానికి చెందిన రైతు బక్కయ్య కు చెందిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ వైరుకు తగులుకొని మృతి చెందిందని దీని విలువ సుమారు 50000 ఉంటుందని బాధితుడు తెలిపారు.

## ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు యం మల్లేష్

### - జడ్పీహెచ్ఎస్ నర్వకు కేటాయింపు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎం మల్లేష్ ఎస్జిటి కి తెలంగాణ ప్రభుత్వ బుధవారం కల్పించిన ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఎస్సే మ్యాతమేటిక్స్ గా పదోన్నతి లభించింది.ప్రస్తుతం మల్లేష్ నర్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వర్తిస్తున్నారు.ఇంతకుముందు ఉట్కూర్ మండలం బిజ్వార్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదలీపై నర్వకు వచ్చారు.నర్వ లో ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి పాఠశాల లో వివిధ రకాల కార్యక్రమాలు,కొత్త కొత్త పద్ధతుల ద్వారా విద్యార్థులకు పాఠాలు బోదించేందుకు కృషి చేసి విద్యార్థులను తీర్చిదిద్దారు.విద్యా బోధనలో తనకంటూ ఓ గుర్తింపును తెచ్చుకున్నాడు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో ఎంతో కృషి చేశారు.ప్రతి విద్యార్థి ఇంటి దగ్గరకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలకు తీసుకొచ్చేవారు.నర్వ పాఠశాలలో విధులు నిర్వహించి మంచి పేరును సంపాదించారు.ముఖ్యంగా పాఠశాలలో,నర్వ గ్రామం లో తనకంటూ ఓ ముద్ర వేసుకొని స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందడం తో పలువురు విద్యార్థుల తల్లి దండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## పిల్లలందరూ ఆల్బెండుజోల్ టాబ్లెట్ 400 మిల్లీ గ్రామ్ వేసుకోవాలి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** నులి పురుగులనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులనీ వీటినే నట్టాలని అంటారని డాక్టర్ రహమత్ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని మొ కర్లాబాద్. గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులందరికీ నులి పురుగుల ఆల్బెండజోల్. టాబ్లెట్లు. (400,మిల్లి గ్రామ్) వేసిన డాక్టర్ రహమత్. మరియు సి రాఘవేందర్. ఈ సందర్భంగా డాక్టర్ రహమత్ మాట్లాడుతూ నులి పురుగులనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులనీ. ఈ వ్యాధి కారకాన్ని అస్కారియాసిస్ అంటారు , ఇవి పేగుల్లో నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవుల ఇవి నెలల్లో గుడ్లు, లార్వాలుగా వృద్ధి చెందుతాయి అని అన్నారు. పిల్లలలో ఇవి ఉంటే వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతాయి అని అన్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ, పోషకాల గ్రాహ్యత ను మెరుగుపర్చే ప్రయోజనాలు కలుగజేస్తుంది. ప్రధానంగా అపరిశుభ్రత వల్ల నులి పురుగులు వ్యాపిస్తాయి. ప్రతి ఒక్కరు చేతులను శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయసుగల పిల్లలందరికీ అంగన్వాడి పాఠశాలలో వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ అందిస్తామని వీటిని పిల్లలకు వేయాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా నులిపురుగుల ప్రోగ్రాం ప్రతి సంవత్సరం జోన్ 27 న నిర్వహించి ప్రతి విద్యార్థికి టాబ్లెట్ వేస్తారని ఆ తేదీ నాడు టాబ్లెట్లు తీసుకొని విద్యార్థులందరికీ 27 నాడు నులిపురుగుల టాబ్లెట్ మళ్లీ అందిస్తామని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### - రంగారెడ్డిగూడ వద్ద బైకును ఢీకొన్న లారీ - బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్





**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రంగారెడ్డి గూడ గ్రామ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. రాజాపూర్ మండలం కుచ్చర్ కల్ గ్రామానికి చెందిన యాదయ్య అనే వ్యక్తి పలు పనుల నిమిత్తం షాద్ నగర్ పట్టణానికి వెళ్లి తిరిగి వస్తుండగా రంగారెడ్డి గూడా గ్రామనికి చేరుకోగానే వెనకనుంచి ఓ ట్యాంకర్ లారీ ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో యాదయ్యకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుని భార్య మాలతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్ తెలిపారు. రంగారెడ్డిగూడ వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. రంగారెడ్డి గూడా గ్రామ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలవడం తమను కలిచి వేసిందని తమ కళ్ళముందే లారీ ఢీకొని చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ రాజాపూర్ మండలం కుచర్కల్ గ్రామానికి చెందిన యాదయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని.. ఈ ప్రమాదం కేవలం బ్రిడ్జి లేనందుననే జరిగిందని... రంగారెడ్డి గూడా జాతీయ రహదారిపై వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని సంఘటన స్థలంలో ఉన్న పలువురు గిరిజన నాయకులు, ప్రయాణికులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జాతీయ రహదారి ఉన్నతాధికారులు స్పందించి జాతీయ రహదారిపై గల ముఖ్య కూడళ్ళలో బ్రిడ్జిలను ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించడం జరుగుతుందని వారిని ఆదుకోవడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు సదరన్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సముదాయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలోని ఎమ్మెల్యేలు వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి లతో కలిసి వారు దివ్యాంగులకు పరికరాలతో పాటు స్కూటీలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో రాణించి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ సంతోష్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భరోసా నూతన భవనాన్ని పరిలించిన జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు, ఐపీఎస్




**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోని రెవెన్యూ కాలనిలో నూతనంగా నిర్మాణం అయిన భరోసా భవనాన్ని జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు, ఐపీఎస్ అదనపు ఎస్పీ గుణ శేఖర్ తో కలిసి పరిశీలించారు. 2 కోట్లతో నిర్మించిన భవన నిర్మాణం పూర్తి కావచ్చినందున త్వరలో ప్రారంభించేందుకు భవనాన్ని సిద్ధం చేయాలని భరోసా ఇంచార్జి ఎస్సై అరుణ కి సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ సిఐ బీమ్ కుమార్, భరోసా కో ఆర్డినేటర్ శివాని తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ నీ సస్పెండ్ చేయాలి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వి.సి. బి జె రావును వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ చౌరస్తాలో వి.సి. దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ యూనివర్సిటీలలో విద్యార్థులకు సమస్య వస్తే నిరసన చేయడం నేరమా అని వారు అన్నారు. నిరసన తెలియజేస్తే విద్యార్థుల జీవితాలనే అంతం చేస్తారా? నిరసన తెలిపితే యూనివర్సిటీ నుంచి వెలివేస్తారా? మళ్ళీ వెలివేతల పర్వానికి తెర లేపిన యునివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల పోరాటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మద్దతు. తెలియజేస్తుందని అన్నారు. సస్పెన్షన్ ఎత్తివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ లో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మరియు మాజీ విద్యార్థి సంఘం నాయకులను, ఎస్ఎఫ్ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ నిరసన తర్వాత విద్యార్థుల పైన పోలీసు కేసులు పెట్టడమే కాకుండా విద్యార్థులను యూనివర్శిటీ నుంచి వెలివేస్తు సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది. సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారు. ఈ సస్పెన్షన్ తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్థకంలో పడనున్నాయి. ఇదే విశ్వవిద్యాలయం లో ఎనిమిదేళ్ళ కిందట ఏ విధంగా రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణం అయిందో మనకు తెలిసిందే. యూనివర్శిటీ లో ప్రస్తుత పరిస్థితులు ఇదే విధంగా రావడం యూనివర్శిటీ లో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని, అణచివేతను ఎలుగెత్తి చాటి చెప్తున్నాయి. ప్రజాస్వామ్యవాదులందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలపాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు, సాయి, మణికంత, దస్థప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన బెటాలియన్ కమాండెంట్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్ కమాండెంట్ ఎన్ వి సాంబయ్య గద్వాల్ ఎస్పీ టీ. శ్రీనివాస రావు ఐపీఎస్ కి పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ చౌహాన్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పెద్దమందడి మండల సర్వసభ్య సమావేశం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### - హాజరు కానున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ రఘు ప్రసాద్ అధ్యక్షతన జరగనుంది. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి హాజరై మండలంలోని ఆయా గ్రామలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన చర్చించనున్నారు.

## మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఒకటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టిసి శ్రీనివాసులు ముదిరాజ్ కోరడమైనది ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. ముదిరాజులను బిసి-డి నుండి ఏ గ్రూపులకు మార్చాలని అదేవిధంగా మత్స్యకారులకు 50 ఏళ్లు దాటిన తర్వాత పింఛన్ ఇవ్వాలని. ప్రభుత్వం తరఫున మోసగాళ్లకు సౌకర్యాలు ఏమన్నా అందించాలని వారు తెలియజేశారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జయప్రసాద్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా జయ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు ఇంతకుముందు మహబూబ్ నగర్ లో విధులు నిర్వహించారు మిడ్జిల్ ఎస్సైగా ఉన్న ఆనంద్ నారాయణపేట విఆర్ కు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా నూతన ఎస్సై జయప్రసాద్ మాట్లాడుతూ మిడ్జిల్ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానన్నారు అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అలాగే మండల ప్రజలంతా సహకరించాలని కోరారు.

## యువత లక్ష్యం వైపు దృష్టి పెట్టాలి

### - రత్నగిరి ఫౌండేషన్ జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి జగన్ మోహన్ రావు పిలుపు

### - విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత డ్రోన్ పైలెట్ శిక్షణ






**పెంట్లవెల్లి మేజర్ న్యూస్:** రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తార %ఖూం% ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో నియోజకవర్గ నిరుద్యోగ యువ మహిళలకు ఈనెల 20వ తేదీ నుండి 30 వరకు హైదరాబాదులో నిర్వహిస్తున్న ఉచిత డ్రోన్ పైలెట్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా రత్నగిరి ఫౌండేషన్ జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి జగన్మోహన్ రావుగారు నేడు శిక్షణ జరుగుతున్న కార్యాలయానికి విచ్చేసి శిక్షణ పొందుతున్న యువ మహిళలకు దిశా నిర్దేశం చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకొని యువత తాము ఎంచుకున్న లక్ష్యాల వైపు దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారికి పిలుపునిచ్చారు డ్రోన్ పైలెట్ శిక్షణ పూర్తయిన తర్వాత సొంతంగా ఉపాధి పొందేందుకు ప్రభుత్వపరంగా సహకారం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ముందుగా ఘట్ కేసర్ అంకుషాపూర్ ఏరియాలో ఉన్న తార డ్రోన్ అకాడమీలో బ్యాచ్ ల వారీగా నిర్వహిస్తున్న డ్రోన్ ఫ్లయింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ సందర్శించారు. శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు తార %ఖూం% మెనేజర్ ఆపరేషన్స్ .డ్రోన్ ట్రైనర్ డా. విజయ్ కుమార్. డ్రోన్ ట్రైనర్ శ్రీనాథ్. రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు సురేష్.రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

## బ్యాటరీ ఆటో రిక్షాలను ప్రారంభించిన జెడ్పిచైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్







**గద్వాల మేజర్ న్యూస్ :** భారతీయ నగరాల్లో తమ ఉనికిని చాటుకోవడం ప్రారంభించిన బ్యాటరీతో నడిచే ఆటో రిక్షాలు, సౌరశక్తి ద్వారా బ్యాటరీలను శక్తివంతం చేయడం ద్వారా భారతదేశం మరో అడుగు ముందుకేసిందని జెడ్పి చైర్ పర్సన్ సరిత అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, ఏఐటియూసి కార్మిక సంఘ నాయకుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆటో రిక్షాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత పట్టణ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ చేతులమీదుగా రిబ్బన్ కటింగ్ చేసి,జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ రహదారులపై ఈ-రిక్షాలు కాలుష్యాన్ని తగ్గించగలవన్నారు.దేశవ్యాప్తంగా నగరాల్లో కాలుష్యం యొక్క ప్రమాదకర స్థాయిలపై చర్చలు జరుగుతున్నప్పటికీ, బ్యాటరీతో పనిచేసే ఇ-రిక్షాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవచ్చాని, చట్టపరమైన ఆమోదం పొందిన ప్రధాన నగరాలలో ఈ వాహనాలను ఇప్పటికే ఉపయోగంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,మహ్మద్ ఇసాక్, నరహరి గౌడ్,టి.శ్రీనివాసులు, పులిపాటి వెంకటేష్, ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్,డిటిడిసి నర్సింహులు, కొటేష్,నాగ శంకర్, రంజిత్ కుమార్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ,సిపిఐ, ఏఐటియూసి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో రైతులకు విత్తనాలు, ఎరువులు లోటు లేకుండా చూడాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో రైతులు సేద్యం చేసేనాటికి విత్తనాలకు, ఎరువులకు లోటు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.వర్షాలు ప్రారంభమై రైతులు సేద్యం చేసే సమయం ఆసన్నమైందనందున రైతులకు అవసరమైన విత్తనాలు కానీ ఎరువులు కానీ కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి జిల్లాలో సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎరువులు, విత్తనాల నిలువల గణాంకాలు తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, వ్యవసాయ ఏ.డిలు,మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డి.ఎం

**నాగర్‌కర్నూల్,మేజర్‌న్యూస్:** నేడు శుక్రవారం తేదీ 28. 06. 2024 రోజున సాయంత్రం నాలుగు4.00గంటల నుండి 5.00గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ టి దేవరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా గ్రామాల ప్రయాణికులు మరియు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీయొక్క విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు ఫోన్ నెంబర్ 9959 226288 ఈ యొక్క ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

## రాష్ట్ర డిజిపితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నూతన చట్టాలపై సమీక్ష సమావేశం



**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్త గురువారం సాయంత్రం పోలీసు కమిషనర్లకు, జిల్లాల ఎస్పీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జులై నెలలో అమల్లో రానున్న నూతన చట్టాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... జులై నెలలో అమల్లోకి రానున్న నూతన చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్షా అదినియం-2023 చట్టాలపై నారాయణపేట జిల్లాలో పోలీసు అధికారులకు, సిబ్బందికి వంద శాతం ట్రైనింగ్ కంప్లీట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ట్రైనింగ్ నిరంతరం కొనసాగిస్తామని జిల్లా పోలీసులకు పూర్తి అవగాహన వచ్చేవరకు వర్క్ షాప్స్ నిరంతరం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ. యన్ లింగయ్య, ఎస్ బి సిఐ రామ్ లాల్, డిసిఆర్బి ఎస్ఐ సునీత మొదలగు వారు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్కు ఖాతాదారులు సన్మానం



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్,:** మండల కేంద్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఏపీజీబీ మేనేజర్ రాంభూపాల్ రెడ్డి సుదీర్ఘకాలం మండలంలో సేవలు అందించి మహబూబునగర్ బదిలీపై వెళ్తుండడంతో గురువారం బ్యాంకు భవనంలో ఖాతాదారులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పెంట్లవెల్లి మండలంలో పనిచేసిన అంతకాలం ఖాతాదారులు తనకు అన్నదమ్ములుగా సహకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం బ్యాంక్ ఖాతా దారులు మేనేజర్ ను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖాతాదారులు రెడ్డి రవి నాయుడు, రాముడు ,శివ ,రమణ ,తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు నిర్దేశించిన రుణాల లక్ష్యాలను చేరుకోవాలి

### - 3268.21 కోట్ల మంజురుతో 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల
### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్






**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బ్యాంకర్లు ప్రజలకు అందించే రుణాల్లో నిర్దేశి%శీ%చబడిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో 2023-24 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ ఆర్ సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ స%శీ%దర్భంగా ఆమె 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2024 మార్చి 31 ముగింపు నాటికి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పై బ్యాంకర్లతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పి.ఎం.ఈ.జి.పి కింద యూనిట్‌లు స్థాపించడానికి అర్హులైన వారికి రుణాలు అందించాలని ఆదేశించారు.గత సంవత్సరం పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను బ్యాంకర్‌లు మంజూరు చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్.హెచ్.జి మహిళా సంఘాల సభ్యులకు వ్యక్తిగత,గ్రూప్ ద్వారా వివిధ కార్యకలాపాలకు బ్యాంక్ ల ద్వారా రుణం మంజూరు చేయాలని కోరారు. జిల్లాకు నిర్ణయించిన ఆయా కార్యక్రమాల లక్ష్యం ప్రకారం రుణం మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో బ్యాంకర్లు, జిల్లా అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లా అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. వ్యవసాయ,ప్రాధాన్యత రంగాలకు ప్రాధాన్యత నివ్వాలని ఆమె సూచించారు. అనంతరం 3268.21 కోట్ల అంచనాతో రూపొందించిన 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. అయితే గత ఆర్థిక సంవత్సరంలో 23-24 గాను రూపాయలు 1863.95 కోట్లు రుణ మంజూరు చేయడం జరిగిందని, ఇందులో అగ్రికల్చర్ కోసం 51.57, మరియు ఎంఎస్ఎంఈ రంగానికి గాను 125.79. మంజూరు చేయడం జరిగిందని, అలాగే ఈ సంవత్సరం 24-25 కు గాను 3268.21 కోట్లు ఇందులో 2768.33 అగ్రికల్చర్ కు మరియు 252.16 కోట్లు ఎం ఎస్ ఎం ఈ రంగానికి కేటాయిస్తూ జిల్లా రుణ ప్రణాళిక ఏసిపి 24-25 ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అర్‌బిఐ ప్రతినిధి గోమతి, నాబార్డు నుండి శ్రీ షణ్ముఖ చారీ, లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డిఆర్‌డిఓ రాజేశ్వరి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎస్‌బిఐ ఏజిఎం అనిల్ కుమార్, డీసీసీబీ సీఈఓ లక్ష్మయ్య, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారే ఉన్నత స్థాయిలో ఉన్నారు

### - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి - ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికిన విద్యార్థులు






**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి చాలా మంది ఉన్నత స్థాయిలో ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని %గ్లానూ% హై స్కూల్ లో విద్యార్థులకి స్కూల్ యూనిఫామ్స్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలని విద్యార్థులకి అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి స్థాయికి రావాలని విద్యార్థులకి సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నందుకు వారికి మంచి పేరు తీసుకురావాలని, ఎటువంటి చెడు అలవాట్లకు లోను కాకుండా బుద్ధిగా చదువుకోవాలని కోరారు.అమెరికా లో తెలుగు మహా సభలకి వెళ్లినపుడు అక్కడ ప్రభుత్వ స్కూల్లో చదువుకున్న వాలే ఉన్నత స్థాయిలో ఉన్నరని మీరు కూడా అలా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు.గత ప్రభుత్వంలో విద్యార్థులకి పుస్తకాలు ఉంటే యూనిఫామ్ ఉండేవి కావు, యూనిఫామ్ ఉంటే పుస్తకాలు ఉండవు కానీ మన ప్రజా ప్రభుత్వంలో స్కూల్ ప్రారంభంలోనే విద్యార్థులకి యూనిఫామ్స్, నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు అన్ని అందిస్తున్నామని అన్నారు.ప్రభుత్వం విద్య పైన ప్రత్యేక దృష్టి ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఓ గోవిందరాజులు, ఉపాధ్యాయులు, కౌన్సిలర్ నిజాం, కౌన్సిలర్ శ్రీను, కొండ నాగేష్, పప్పి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు దినేష్, నాగరాజు, నాని గౌడ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లు, ప్రజలు సంయమనం పాటించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్
### - కలెక్టర్ సూచనల మేరకు డాక్టర్ల సమ్మె విరమణ

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లపై ప్రజల దాడి ఘటనపై చేపట్టిన నిరసనను విరమించుకొనాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ డాక్టర్లను కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ప్రైవేటు డాక్టర్లు, జిల్లా అధికా రులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ప్రైవేటు ఆసుపత్రి డాక్టర్లపై జరిగిన దాడిని నిరసిస్తూ ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు బంద్‌కు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగి న సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా డాక్టర్లు, ప్రజలు సంయమనం పాటించాల న్నారు. జరిగిన సంఘ టనపై విచారణ చేపట్టేందుకు ఇండిపెండెంట్ కమిటీని ఏర్పాటు చేసి విచా రణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఇలాంటి సంఘట నలు జరిగినప్పుడు ప్రజలు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోకుండా, చట్టపరంగా చర్యలు చేపట్టేందుకు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. డాక్టర్లకు, ప్రజలకు మునుముం దు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. చికిత్స సమయంలో పేషెంట్ మరణించి నట్లయితే డాక్టర్లు ప్రజలకు స్పష్టం గా కారణాలను తెలియపరిచినట్లయితే ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించవచ్చు అన్నారు. డాక్టర్లు వెంటనే తమ సమ్మెను విరమించుకొని ప్రజలకు అందుబాటులో ఉండిమంచి వైద్య సేవలు అందించాలన్నారు. కలెక్టర్ సూచనలమేరకుప్రైవేటుడాక్టర్లు తమసమ్మెను విరమించుకుంటున్నట్లు తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757